జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ప్రభుత్వ స్థలం ఆక్రమణ

- జర్నలిస్ట్ కాలనీలో సుమారు ఎకరం స్థలం కబ్జా
- తాసీల్దార్‌ను అడ్డుకొని వాగ్వాదానికి దిగిన ఆక్రమణదారులు

జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు

బంజారాహిల్స్,మార్చి 15: జూబ్లీహిల్స్ రోడ్ నం. 70లోని జర్నలిస్ట్ కాలనీలో ఉన్న ఖరీదైన ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురవుతోంది. షేక్‌పేట మండల పరిధిలోని సర్వేనంబర్ 403లో ఉన్న జర్నలిస్ట్ కాలనీకి, జూబ్లీహిల్స్ రోడ్ నం. 69 ఎఫ్‌కు మధ్య సుమారు రెండు ఎకరాల వరకు కొండలతో కూడుకున్న ప్రభుత్వ స్థలం ఉంది. కొంతకాలంగా జర్నలిస్ట్ కాలనీ లే అవుట్‌లోని ప్లాట్ నంబర్ 1 నుంచి 9 వరకు ఆయా స్థలాల్లో ఉంటున్నవారు.. తమ వెనుక ఉన్న కొండను తవ్వుకుంటూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఒక్కో ప్లాట్ వెనుకాల సుమారు 200 నుంచి 1200 గజాల స్థలం ఉండటంతో కొంతమంది ఏకంగా కొండను తవ్వేసి.. చదును చేసుకుని గార్డెన్స్ ఏర్పాటు చేసుకోగా, మరికొంత మంది సెక్యూరిటీ గదులు, క్రీడా స్థలాలు ఏర్పాటు చేసుకున్నారు. సుమారు రూ.120 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేస్తున్నారంటూ ఇటీవల స్థానికులు సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం షేక్‌పేట మండల తాసీల్దార్ అనితారెడ్డి తారెడ్డి జర్నలిస్టు కాలనీని సందర్శించి.. కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించేందుకు యత్నించగా.. ప్లాట్ నం. 7, 8కి చెందిన పురుషోత్తంరెడ్డి అనే యజమాని, అతడి కుటుంబసభ్యులు అడ్డుకున్నారు. తాసీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. వీడియోలు తీస్తూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పురుషోత్తం రెడ్డికి చెందిన ప్లాట్ల వెనుకాల సుమారు 700 గజాలకు పైగా స్థలం ఆక్రమణకు గురైందని, ఈ స్థలంలో సెక్యూరిటీ గదులతో పాటు ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేసుకున్నారని అధికారులు గుర్తించారు. ఈ ప్లాట్‌తో పాటు మరికొన్ని ప్లాట్ల వెనుకాల కూడా ఆక్రమణలు జరిగినట్లు గుర్తించామని, వాటిని తొలగించి ప్రభుత్వ హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేస్తామని షేక్‌పేట తాసీల్దార్ అనితారెడ్డి తెలిపారు. దీంతో పాటు ప్లాట్ నంబర్ 1 వెనుకాల అక్రమంగా కొండను తొలగిస్తున్నట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు పనులను ఆపేయించారు. సర్వే నిర్వహించిన తర్వాతే పనులు చేయాలని ఆదేశించారు.

సైనిక కుటుంబాల సమస్యలు పరిష్కరించండి..!

- కలెక్టర్‌కు మొరపెట్టుకున్న జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు
- సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): సైనికుల కుటుంబాలకు ప్రివీకరణ పత్రాల జారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా సైనిక్ బోర్డ్ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వితంతువులు సైతం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా సైనిక్ బోర్డు సమావేశం జరిగింది. సైనిక కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కూడా రావాల్సి ఉన్నదని, మాజీ సైనిక కుటుంబాలకు పావలా వడ్డీ పథకం ఉన్నప్పటికీ వారికి బ్యాంకు నుంచి ఎలాంటి సాయం అందడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. డబుల్ బెడ్రూమ్ పథకంలో 2 శాతం రిజర్వేషన్ కూడా ఉన్నదని, అమలు కావడం లేదంటూ కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యలన్నింటిపై కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందించేలా తాసీల్దార్లకు ఆదేశాలిస్తామని తెలిపారు. రెండు నెలల్లో ఇండ్ల స్థలాలు మంజూరు చేయిస్తామని, బ్యాంక్ నుంచి అందాల్సిన సాయంపై సిబ్బందితో చర్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవానికి విరాళాలు భారీగా వచ్చేలా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ బోర్డు సెక్రటరీ శ్రీనేశ్ కుమార్, కల్పనా వేణుమాధవ్, సురేశ్ కుమార్, శిల్పా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైనిక్ బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కస్టడీ పిటిషన్‌పై.. కౌంటర్ దాఖలు చేయండి

- విచారణ నేటికి వాయిదా

నాంపల్లి కోర్టులు, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ప్రత్యేక నిఘా విభాగం మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును 10 రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ పంజాగుట్ట ఏసీపీ వెంకటగిరి సమక్షంలో దాఖలు చేసిన పిటిషన్‌పై 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కన్నయ్యలాల్ శుక్రవారం విచారణ చేపట్టారు. కౌంటర్ దాఖలు చేయాలని నిందితుడి తరపు న్యాయవాదిని ఆదేశిస్తూ.. విచారణను శనివారానికి వాయిదా వేశారు.

ఈవ్ టీజింగ్ చేశారు.. జైలు పాలయ్యారు

బేగంపేట, మార్చి 15: అమ్మాయిలను ఈవ్ టీజింగ్ చేసిన ఇద్దరు యువకులపై రాంగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయస్థానం ఆ ఇద్దరి యువకులకు 4 రోజుల పాటు జైలు శిక్ష విధించింది. పోలీసుల కథనం ప్రకారం.. సింధి కాలనీకి చెందిన రాజు (26), నల్లగుట్టకు చెందిన కృష్ణ (24) నెక్లెస్‌రోడ్డు, ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ యువతులను ఈవ్ టీజింగ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వీరిద్దరిని అదుపులోకి తీసుకొని, శుక్రవారం సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని న్యాయస్థానంలో హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ శారదాదేవి వీరికి 4 రోజుల జైలు శిక్ష విధించినట్టు రాంగోపాల్‌పేట పోలీసులు తెలిపారు.

ఫెడెక్స్‌లో డ్రగ్ సరఫరా చేస్తున్నారంటూ.. స్కైప్‌లో బాధితుడికి బెదిరింపు

- ప్రీ అప్రూవల్ లోన్ తీసుకొని రూ. 20 లక్షలు కాజేసిన సైబర్ చీటర్స్

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): మీ పేరుతో ఐదు పాస్‌పోర్టులు, డ్రగ్స్ ఫెడెక్స్ కొరియర్‌లో రవాణా అవుతున్నాయి.. మిమ్మల్ని అరెస్ట్ చేస్తాం.. అంటూ బెదిరించిన సైబర్‌నేరగాళ్లు ఒక వ్యక్తి వద్ద నుంచి రూ. 20 లక్షలు దోచేశారు. స్కైప్‌లో ఇంటర్వ్యూ చేస్తూ అతడి పూర్తి వివరాలు తీసుకొని పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి ప్రీ అప్రూవల్ లోన్ రూ. 20 లక్షలు తీసుకొని నయా పంథాలో మోసానికి పాల్పడ్డారు. నగరానికి చెందిన బాధితుడికి ముంబై సైబర్‌క్రైమ్ నుంచి మాట్లాడుతున్నామంటూ నిందితులు ఫోన్ చేశారు.

మీ ఫెడెక్స్ పార్సిల్‌లో ఐదు పాస్‌పోర్టులు, 30 ప్యాకెట్ల ఎల్ఎస్‌డీ డ్రగ్, ఒక ల్యాప్ టాప్ ఉన్నాయని, మీ ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ ఆధారంగా ముంబై కస్టమ్స్‌లో కేసు నమోదు చేశారంటూ మాట్లాడారు. విచారణ పేరుతో రెండు గంటలపాటు బాధితుడిని బెదిరించి.. వ్యక్తిగత వివరాలతో పాటు, బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకున్నారు. మీపై సీబీఐలో కేసు నమోదయ్యిందని, ఎఫ్ఐఆర్ నంబర్‌ను కూడా పంపిస్తున్నామని చెప్పారు. సైబర్ నేరగాళ్లు బాధితుడి నుంచి సేకరించిన బ్యాంకు సమాచారం ద్వారా అతడి పేరుతో రూ.20లక్షల ప్రీ అప్రూవల్ లోన్ తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రియల్‌ఎస్టేట్‌లో పెట్టుబడి పేరుతో.. బురిడీకొట్టించిన ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): రియల్‌ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు ఇస్తామంటూ అమాయకుల నుంచి రూ.7కోట్లు వసూలు చేసి, మోసగించిన ఇద్దరిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తమ్మినేడి శ్రీవెంకట రమణ ప్రసాద్, కొర్రపాటి వెంకట రత్నం, వెంకట చిరంజీవి, విఠల్‌రెడ్డి తదితరులు కలిసి జేజే ఇన్‌ఫ్రా ఇండియా ప్రై.లిమిటెడ్‌తో పాటు ఇతర కంపెనీలతో కలిసి 2012లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించారు. ఈ క్రమంలో రియల్‌ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టిన వారికి 2021 నుంచి ప్రతినెల అద్దె చెల్లిస్తామని నమ్మించారు. ఈ విషయమై టెలీకాలింగ్, న్యూస్ పేపర్స్, బ్రోచర్స్ తదితర మార్గాల్లో విస్తృతంగా ప్రచారం చేసి, జనాలను ఆకర్షించారు. భూములపై పూర్తిస్థాయి హక్కులు లేనప్పటికీ ఖాళీ స్థలాలను చూపించి, మూడేళ్లలో ప్రాజెక్ట్‌ను పూర్తిచేస్తామంటూ కమర్షియల్ స్థలాలను రూ.10 వేలకు గజం చొప్పున ఆఫర్ చేశారు. పెట్టిన పెట్టుబడికి రెట్టింపు లాభాలను చెల్లిస్తామంటూ నమ్మించారు. ఈ క్రమంలో దాదాపు రూ.7కోట్ల వరకు వసూలు చేసిన నిందితులు.. ఎంతో మందిని మోసగించారు. ఇప్పటి వరకు 15 మంది బాధితులను గుర్తించారు. బాధితుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఈఓడబ్ల్యూ పోలీసులు జేజే ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తమ్మినేది శ్రీవెంకటరమణ ప్రసాద్, మార్కెటింగ్ ఏజెంట్ కొనరాజు వెంకట రత్నంను అరెస్టు చేశారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client intends to purchase agriculture land to an extent of 2 Acres from Mekala Rajashekar Reddy S/o. Mekala Laxma Reddy GPA holder of Bhuvi Homes Pvt Ltd and an extent of Ac 15-28 guntas in Survey No. 219/6 of Nemaragomula Village, Bibinagar Mandal, Yadadri-Bhuvanagiri District, Telangana from **BHUVI HOMES PVT LTD** represented by its Managing Director Naveen Kongara S/o. Shanker Kongara by way of part purchase/development.
If any person or persons having any right, title, claim or interest in and over the said property, may contact the undersigned with relevant documents within **7 days** from the date of publication of this notice, otherwise my client will proceed with the registration of Sale Deed / Development Agreement in its favour. Thereafter any objections or claims or whatsoever shall not be entertained.
Sd/- **G.V.MALLIKHARJUNA RAO**
Advocate
S.R.T. 270, SANATHNAGAR
HYDERABAD
CELL: 9866137083

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★మీ బిల్డింగ్‌లోని బాత్‌రూమ్స్ మరియు శ్లాబ్, సైడ్ గోడ, రూఫ్, ఓపెన్ టెర్రస్ వర్షాకాలపు లీకేజీలను అత్యాధునిక కెమికల్స్, ఇంజక్షన్ గ్రౌట్ టెక్నాలజీల ద్వారా 100% గ్యారంటీతో వేయబడును. సెల్: 7032375423. NTW-00

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రా: 9392468282, 8333030227. NT-319766

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

TOURS & TRAVELS

★29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 య॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో॥; ★03/05 - గోరఖ్‌పూర్, కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

EDUCATION

★Dear Science and Maths Teachers around Himayat Nagar "To Scale Greater Heights" in your Career Whats App your details on 6309824365. NT-319784

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE



★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-327963

★బీబీనగర్ to అనంతారం, కేసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★కేవలం 6 లక్షలకే ప్లాట్ శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాట్‌తో ప్రతినెల రూ. 12,000/- రెంట్ నెలకు. 7893397527. NT-311590

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567, 1 Week only. NT-320385

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. ల॥ ఆఫర్: 7989909529. NT-320387

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE / RENT

★3500 Sy. Commercial Land with 8000 Sft. RCC Building suitable for Hospitals, Petrol Bunks, Institutions, Function Halls. Facing (240 rft), Vemulawada Bypass Road at Sapthagiri Colony, Karimnagar is for Sale/Rent. Call: 9515372251. NT-53090

FLAT FOR SALE



★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

VILLAS SALE @ SHANKARPALLI
₹6200/- Per Sft
2830 Builtup Area
RERA Approved
Bank Loan Avaliable
For More Details
9000423458

FLAT FOR SALE

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★Kuntloor, GVR Colony, Beside Central Nursery, N/F, 2BHK Inde House Sale, All Amenities, 30 Feet Road, 100% Vastu, 70 Lakhs Negot: 8688813460. NT-311809

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★Urgent Requirements Freshers/ Experienced Telecaller and Field Executive @ Forte Management Services, Golden Edifice, Khairtabad. Ph: 8722242029. NT-311543

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★ప్రముఖ ISO Certified సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు ఆఫీస్ అసిస్టెంట్స్ మరియు టెలికాలర్స్, హెల్పర్స్ వెంటనే కావలెను. 7675910480. NT-319995

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

FIELD SUPPORT ENGINEERS

★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్హులైన "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

WANTED TEACHERS

★Wanted Adhoc Staff for CRPF Public School: Occupational therapist-01, Helper (Male)-01. Walk-in-Interview on 18-03-2024 (Monday) 09-00 AM. Please Check the details and further visit: www.crpfpublicschool.com, 040-27981257. Interested Candidates Walk-in-Interview with Original Documents at CRPF Public School, Group Center CRPF, Jawahar Nagar, Secunderabad-500 078, T.S. NT-2144

★SAGE SCHOOL (CBSE), Uppal Road, Medipally. Requires Experienced, Administrators, Front Office Executives, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Art, Computer, Skating. Attractive Salary. Walk-in-Interview on 16/03/24 to 18/03/24 from 9 am to 3 pm. 9010802229/9908783168 hr@sageschool.edu.in NT-320000

CHANGE OF NAME

★I, MADHURAPAKA UDAY KUMAR BEULAH CHRISTINA NAIDU, D/o. Madhurapaka Uday Kumar, Aged about 50 years, Occ: T.V. Artist, R/o. Flat No. 410, 4th Floor, Classic Elegant Apartments, Kachiguda, Hyderabad, Telangana State, Pin Code-500 027, have Changed My Name to BEULAH CHRISTINA NAIDU MADHURAPAKA for all future purpose. NT-328413

★I, VADLA NARASIMHA CHARY, S/o. Veeraiah is being used/called as a V MAHESH, S/o. Veeraiah. Now I hereby wish to rectify all My Records as VADLA NARASIMHA CHARY, S/o. Veeraiah as per Education Records (SSC No. PC/25/0247285/0). Here after I will only use VADLA NARASIMHA CHARY for all purposes & will never use V MAHESH. NT-328310

★I, AYUB MOHAMMED KHAN, S/o. Mohammed Rehman Khan, R/o. 6-1-69, Bhagyalakshmi Colony, Manikonda, Hyderabad-500 089, Rangareddy have Changed My Name to MOHAMMED AYUB KHAN vide affidavit No. U022800, sworn before K.Vijayender Reddy Public Notary, Dated 14-03-2024. NT-10496

★I, RASHMI SANTOSHKUMAR MADAS, W/o. Santoshkumar Madas, R/o. Flat No. 102, Padmini Residency, Shilpa Enclave, Chandanagar, Serilingampally, Dist: Rangareddy, Hyderabad-500 050, have Changed My Name to LAVANYA SAKINALA for all purposes. NT-10501

★I, P RAGHAVENDER, S/o. Late P Narasimha Chary, R/o. H.No. 1-6-1000, 2nd Floor, Musheerabad, Hyderabad, Telangana-500 020 State. Changed My Child Name in her Birth Certificate from P NIVRITHI to PULIGILLA YASHASWINIE and My Name from P RAGHAVENDER to PULIGILLA RAGHAVENDER and My Wife Name from P RAVALI to PULIGILLA RAVALI. NT-328311

LOST

★I, MEREENA CHRISTOPHER, D/o. K.Christopher, R/o. 1-1-467/1, Gandhi Nagar, New Bakaram, Near Janapriya Bodes, Secunderabad, Telangana State. Lost My Original Passport bearing No. B0331164. If anyone found, please Cont: 9052270004. NT-328312

★I, V. ARUN KUMAR, R/o. H.No. 1-19-84/46, Shank Colony, Kapra Mandal, Medchal-Malkajgiri Dist., Hyd-500 062, have Lost My Original Passport bearing No. L8192194, while travelling by Bus from ECIL to Sharada Bus Stop. If anybody found, please return the same to the above address or Call: 9492778256. NT-96893

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (15% GST Incl) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
ఆర్టీసీ క్రాస్ రోడ్, పెద్దఅంబర్‌పేట్ : 9182777202
మల్కాజ్‌గిరి, ECIL: 9182777125
అమీర్‌పేట్, పెద్దమ్మగుడి : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, బడంగ్‌పేట్ : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, పంజాగుట్ట : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మొదటి రోజు టీజీ నంబర్.. ఫ్యాన్సీ ఆదాయం రూ.2.94 కోట్లు

- ప్రారంభ నంబర్లను దక్కించుకునేందుకు పోటీపడ్డ వాహనదారులు
- గ్రేటర్ ఆదాయం రూ.1.32 కోట్లు

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : టీజీ నంబర్ ప్లేట్ ప్రారంభ రోజునే రూ.2 కోట్ల 51 లక్షల ఆదాయం రవాణా శాఖ ఖాతాలో జమ అయ్యింది. టీఎస్ స్థానంలో టీజీ ప్రారంభించడంతో నంబర్లు మొదటి నుంచి కేటాయించడం జరిగింది. దీంతో తొలి నంబర్లను దక్కించుకోవడానికి వాహనదారులు పోటీ పడ్డారు. తమకు నచ్చిన నంబర్ కోసం లక్షలు కేటాయించి ఫ్యాన్సీ నంబర్‌ను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్సీ నంబర్ల బిడ్డింగ్‌తో రూ.2 కోట్ల 51 లక్షల 86 వేల ఆదాయం సమకూరింది. కాగా, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌లో రూ. కోటి 32 లక్షల 75వేల ఆదాయం వచ్చింది. అత్యధికంగా ఖైరతాబాద్‌లో టీజీ 09 0001 నంబర్‌ను రూ 9 లక్షలకు రుద్రరాజు కైవసం చేసుకున్నారు. 0001, 0002, 0003,4,5,6,7,8,9 నంబర్లను బిడ్డింగ్‌లో కైవసం చేసుకోవడానికి ఆసక్తి చూపారు.

ఒమన్ దేశస్తుడికి.. కిమ్స్ పునర్జన్మ

కిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని కోలుకున్న ఒమన్ దేశస్తుడితో కిమ్స్ వైద్య బృందం..

బేగంపేట, మార్చి 15: ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఓ విదేశీయుడికి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి వైద్యులు శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఈ వివరాలు శుక్రవారం కిమ్స్ ఆసుపత్రి ఎండోవాస్క్యులర్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్రనాథ్ వెల్లడించారు. ఒమన్ దేశానికి చెందిన ముసా మహ్మద్ గుండె నుంచి మంచి రక్తాన్ని ఇతర శరీర భాగాలకు తీసుకువెళ్లే ఉదరభాగంలోని రక్తనాళం వాసింది. స్వదేశంతోపాటు పలు చోట్ల చికిత్స చేయించుకున్నా.. నయం కాలేదు. చివరకు కొంతమంది సలహా మేరకు ఇండియాలో ఉన్న కిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. అప్పటికే అతడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. ఈ క్రమంలో రోగిని పరీక్షించి.. వెంటనే శస్త్ర చికిత్స చేయాలని నిర్ధారించారు. డాక్టర్ నరేంద్రనాథ్ ఆధ్వర్యంలో చికిత్స చేశారు. ఈ చికిత్సతో రక్త సరఫరాను పునరుద్ధరింప చేశామని వైద్యులు తెలిపారు. చికిత్స అనంతరం ముసా మహ్మద్ కిమ్స్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారని వైద్యులు తెలిపారు.

టీస్కాబ్‌లో అమృత్‌కాల్ పర్యవేక్షణ కమిటీ సమీక్ష

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకులో శుక్రవారం అమృత్ కాల్ పర్యవేక్షణ, సమీక్ష కమిటీ సమావేశం జరిగింది. స్వల్ప కాలిక సహకార పరపతి వ్యవస్థ, వ్యాపార అభివృద్ధికి గానూ ప్రణాళిక విస్తరణను అధ్యయనం చేయమని కేంద్ర ప్రభుత్వ తరపున అమృత్ కాల్ ప్రాజెక్టును ఎన్ఎఎఫ్ఎస్ఎసీవోటీకి అప్పగించారు. టెస్కాబ్ హైదరాబాద్‌లో వ్యాపార వృద్ధిని విస్తరించే చర్యలపై అధ్యయనంలో భాగంగా పర్యవేక్షణపై సమీక్ష కమిటీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ ప్రాజెక్టుపై త్వరలోనే సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖకు సమర్పించనున్నారు. ఈ సమావేశంలో కర్ణాటక రాష్ట్ర సహకార మంత్రి కేఎన్ రాజన్న, టీస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ఎండీ భీమా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Vittiya Sanchar Syndicate

సైట్‌లైట్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, హైదరాబాద్.
సోమాజీగూడ (4928), # 6-3-1086, అంతస్తు, విస్తారా గ్రాండ్ టవర్స్, రాజభవన్ రోడ్, సోమాజీగూడ-500 082.
ఫోన్: 040-23436965, మొబైల్ నం: 8446128770.
ఇ-మెయిల్: cb4928@canarabank.com

చరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ, హైదరాబాద్, తెలంగాణ-500 026 ద్వారా వేలం వేయబడే దిగువ తెలిపిన చరాస్తుల కొనుగోలు క